ప్రకాశం జిల్లా తేది:21.02.2024

జిల్లాకు ముఖ్యమంత్రి గారి పర్యటన దృష్ట్యా భద్రతా ఏర్పాటులను పరిశీలించిన ప్రకాశం జిల్లా కలెక్టర్ గారు, ఎస్పీ గారు మరియు SSG ఆఫీసర్.

అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్) ద్వారా ముఖ్యమంత్రి గారు పర్యటించే ప్రాంతాల్లో పూర్తిస్థాయి భద్రతా ఏర్పాట్లు

నవరత్నాలు -పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా అర్హులైన పేదలకు ఒంగోలు నగరంలోని మల్లేశ్వరపురం, అగ్రహారం, వెంగముక్కలపాలెం గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న లే ఔట్ లలో ఇళ్ల పట్టాల పంపిణీకి ఈ నెల 23న రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.యస్.జగన్ మోహన్ రెడ్డి గారు ఒంగోలు,యన్. అగ్రహారం రానున్న నేపథ్యంలో ప్రకాశం జిల్లా కలెక్టర్ శ్రీ ఏ.ఎస్.దినేష్ కుమార్ IAS గారు, ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ పి.పరమేశ్వర రెడ్డి ఐ.పి.యస్ గారు మరియు SSG ఆఫీసర్ అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్) నిర్వహించి, ఒంగోలు శాసన సభ్యులు శ్రీ బాలినేని శ్రీనివాస రెడ్డి గారు, జాయింట్ కలెక్టర్ శ్రీ గోపాల క్రిష్ణ గారు, ఒంగోలు నగర మేయర్ శ్రీమతి గంగాడ సుజాత గారు కలసి అన్ని భద్రతా ఏర్పాటులను స్వయంగా పరిశీలించారు.

దీనిలో భాగంగా అధికారులు ముఖ్యమంత్రి గారి హెలికాప్టరు దిగేందుకు ప్రత్యేకంగా నిర్మించిన హెలిప్యాడ్ ఏరియా వద్ద భద్రతా ఏర్పాట్లను, CM కాన్వాయ్ కి సంబంధించి మార్గమును, ముఖ్యమంత్రి గారు ప్రసంగించే సభ వేదిక ప్రాంతాన్ని, వీఐపీల వాహనాల రాక, సామాన్య ప్రజలు వచ్చు/వెళ్ళు మార్గాలను, వాహనాల ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, పార్కింగ్ ఏరియా,పైలాన్ నిర్మాణ పనులను, హెలిప్యాడ్ నుంచి సభా ప్రాంగణం వరకు ఉన్న రూట్ ను క్షుణ్ణంగా పరిశీలించి మిగిలిన ఏర్పాటులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. బ్యారికేడ్ల ఏర్పాటు, బందోబస్తు మరియు భద్రత ఏర్పాటులను సమీక్షించి అధికారులకు పలు సూచనలు తెలియచేసినారు.

సభా ప్రాంగణాన్ని వేదికను సిద్ధం చేయాలని, అన్ని సదుపాయాలు చక్కగా ఏర్పాటు చెయ్యాలని, అన్ని శాఖల అధికారులు మరియు సిబ్బంది ఎలాంటి సమస్య రాకుండా సమన్వయంతో పనిచేయాలని అధికారులను కలెక్టర్ గారు ఆదేశించారు.

సీఎం గారి పర్యటన సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన భద్రతా చర్యల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా బందోబస్త్ ఏర్పాట్లు చేయాలని, అధికారులు, ముఖ్య నాయకుల వాహనాలకు మరియు ఇతరుల వాహనాలనకు పార్కింగు స్థలాలు ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని, ఇతర శాఖల సమన్వయంతో అన్ని చర్యలు చేపట్టాలని, ముఖ్యమంత్రి పర్యటనలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అత్యంత పకడ్బందీగా భద్రతా చర్యలు తీసుకోవాలని, పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ గారి ఆదేశించారు.

వారి వెంట ASP (క్రైమ్)యస్.వి. శ్రీధర్ రావు, AR అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, SSG డిఎస్పీ కె.శ్రీనివాసరావు, ఒంగోలు డిఎస్పీ యం.కిషోర్ బాబు, DSB DSP ఎ.రామచంద్ర, ట్రాఫిక్ డిఎస్పీ శ్రీనివాసరావు, దిశ డిఎస్పీ శ్రీనివాసరావు, సీఐలు, ఆర్ఐలు మరియు తదితరులు ఉన్నారు.








ACE





